




# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి గురువారం 28-12-2023 సంపుటి : 06 సంచిక : 107 పేజీలు : 8 వెల : రూ 3-00


# తెలుగు రాష్ట్రాల్లో చలితీవ్రత

## 16వ రోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

**మరింత ఉధృతంగా ఆందోళనలు**


**ఏలూరు ఎమ్మెల్యే ఆళ్లనాని ఇల్లు ముట్టడి**



విజయవాడ,డిసెంబ్27:( విభారె) అంగన్వాడీల సమ్మె 16వ రోజుకు చేరింది. ఊరూవాడా అంతటా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వంతో జరిగిన చర్చలు ఫలవంతం కాకపోవడంతో అంగన్‌వాడీలు సమ్మెను కొనసాగిస్తున్నారు. మంగళవారం ప్రభుత్వం, అంగన్వాడీల సంఘాలకు జరిగిన చర్చల్లో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతరాహితంగా వ్యవహరించింది. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న సమ్మె బుధవారం 16వ రోజుకు చేరుకుంది. దీనికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి చేయాలని మూడు సంఘాల ఆధ్వర్యంలో నిర్ణయించారు. దీనిలో భాగంగా ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని ఇంటి వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీనిలో భాగంగానే మండలంలోని ఇర్రిపాక స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు నివాసాన్ని ముట్టడించి మండుటెండ లో నిరసన తెలిపారు. జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి మండలాల అంగన్వాడి వర్కర్లు ఈ సమ్మెలో పాల్గొన్నారు.

**గణనీయంగా పడిపోతున్న రాత్రి ఉష్ణోగ్రతలు**

**విశాఖ వద్ద పొగమంచుతో వాహనాల ఢీ**



విశాఖపట్టణం,డిసెంబ్27:( విభారె): తెలుగు రాష్ట్రాల్లో చలితీవ్రత క్రమంగా పెరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. తెల్లవారి 7 గంటలైనా సూర్యుడు కనిపించని పరిస్తితి నెలకొంది. ఓ వైపు పొగమంచుతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు విపరీతమైన చలితో ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. చలినుంచి ఉపశమనం కోసం చలిమంటలను ఆశ్రయిస్తున్నారు. పొమంచు కమ్మేయడంతో రహదారులు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొమంచు కమ్మేయడంతో రహదారులు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులో పొగమంచుకమ్మేసింది. రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు 8 డిగ్రీలకు పడిపోయాయి. మరోవైపు యాదాద్రిలోనూ పొగమంచు కమ్మేయడంతో ఇటు స్థానికులు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన పొగమంచు కురుస్తుండటంతో స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులు స్కూలుకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇటు హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై మంచు కురుస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పొగమంచుకమ్మేయడంతో రహదారులు కనిపించక అవస్థలు పడుతున్నారు. మరోవైపు దట్టంగా అలముకున్న పొగ మంచు ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకంటోంది. తెల్లవారుజామును కురుస్తున్న మంచు తుంపరలను ప్రకృతి ప్రేమికులు ఎంజాయ్ చేస్తున్నారు. అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో మంచు కొండలు కాశ్మీరును తలపిస్తున్నాయి. సూర్యోదయం వేళ వెండికొండల్లా మెరుస్తున్న వంజంగి మేఘాలకొండ అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. కాగా పాడేరును దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఇక్కడి ఉష్ణోగ్రతలు 11 డిగ్రీలుగా నమోదు అయ్యాయి. ఇకపోతే పొగమంచు ప్రాణాలు మీదకు తీసుకొస్తోంది. ఉదయాన్ని ప్రయాణించే వాళ్లంతా అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని డ్రైవింగ్ చేయాల్సి వస్తోంది. ఎంత జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తున్నా ప్రమాదాలు మాత్రం ఆగడంలేదు. మొన్నటికి మొన్న మంచు ప్రభావంతో తెలంగాణలో రెండు ప్రమాదాలు జరిగాయి. అందులో ఆరుగుగు మృత్యువాత పడ్డారు. ఇప్పుదు వైజాగ్‌లో కూడా అలాంటి ప్రమాదమే జరిగింది. విశాఖ కొమ్మాది కూడలి వద్ద వరుసగా ఐదు వాహనాలు ఢీ కొన్నాయి. ప్రాణ నష్టం మాత్రం జరగలేదు. కొమ్మాది జంక్షన్ వద్ద ముందు ప్రైవేట్ బస్సు , ట్యాంకర్ ఢీ కొట్టింది. ముంచు కారణంగా ఆ ప్రమాదాన్ని పసిగట్టలేకపోయిన కార్లు కూడా దా వాహనాలను ఢీకున్నాయి. ఏకంగా మూడు కార్లు ఆ వెహికల్స్‌ను ఢీ కొట్టాయి. ఐదు వాహనాలు ఢీ కొన్న ఘటనతో కొమ్మాదిలో పూర్తిగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ప్రమాదానికి అటూ ఇటూ భారీగా వాహనాలు జామ్ అయ్యాయి. అసలే పొగమంచు ఇటు ట్రాఫిక్, చలి కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. గంటల తరబడి రోడ్డుపైనే ఉ ండిపోవాల్సి వచ్చింది.

## అసంతృప్తులు సహజమే: సజ్జల

అమావతి,డిసెంబర్27 : ఏ పార్టీలోనైనా కొన్ని అసంతృప్తులు సహజమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మా పార్టీ మంచి ఫామ్‌లో ఉంది కాబట్టే.. పోటీ చేయటానికి నాయకులు పెద్దసంఖ్యలో వస్తున్నారన్నారు. అసంతృప్తుల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.



అసంతృప్తులు లేకపోతే అది చెల్లని పార్టీ అనుకుంటారని పేర్కొన్నారు. జనవరిలో విజయవాడలో భారీ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించ బోతున్నాం. అంబేద్కర్ ఆశయ సాధనలో వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ముందుంటుందని సజ్జల అన్నారు. పార్టీలో పోటీ ఉండడం మంచిదన్నారు. అలాగే పార్టీ అధికారంలోకి మళ్లీ వస్తుందన్న నమ్మకంతోనే పలువురు ఆశాభావులు పెరిగాని అన్నారు.

## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు.....




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 27-కొద్ది రోజుల్లో 2023వ సంవత్సరం ముగిసిపోనుంది. కొత్త ఏడాదికి 2024 కు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి నంద్యాల జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను జరుపుకోవడానికి యువత సమాయాత్తమౌతోంది. ఈ సందర్భంలో నంద్యాల జిల్లా పరిదిలో న్యూ ఇయర్ వేడుకలకు సంబందించి జిల్లా పోలీసు వారు కొన్ని ఆంక్షలు విదించారు డిసెంబర్ 31 తేదీ రాత్రి ఒంటి గంట వరకు మాత్రమే కొత్త ఏడాది వేడుకలు జరుపుకోవాలి. న్యూ ఇయర్ ఈవెంట్స జరుపుకునేవారు రెండు రోజుల ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలి.మరియు సీసీ కెమరాల పర్యవేక్షణ తప్పనిసరి. మోటార్ బైక్ ల సైలెన్సర్ తీసివేసి ఆదిక శబ్ధం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదు. మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదు.వాహనాలపై ఆదిక వేగంతో మరియు ప్రమాదకరమైన డ్రైవింగ్ చేయరాదు. అవుట్- డోర్ కార్యక్రవాలు జరిగే ప్రాంతాల్లో డీజే సౌండ్ బాక్సులు, బాణాసంచాను కాల్చడానికీ అనుమతి ఇవ్వట్లేదని స్పష్టం చేశారు.మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి దిశ పోలీసులు మరియు జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటాయని తెలిపారు. వైన్ షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని , బైక్ రేసర్లపై నిఘా ఉంచుతామని అన్నారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని, పోలీసులకు సహకరించాలని సూచించారు. పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని వివరించారు. ప్రత్యేక పోలీసు బృందాలను నియమిస్తామని అన్నారు.ఈ నిబందనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పై నిభందనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలు అందరూ సంతోషంతో జరుపుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జనసేనలో చేరిన వైకాపా ఎమ్మెల్సీ వంశీకృష్ణ

**కార్పొరేటర్లతో సహా జనసేన పార్టీలో చేరిక**

**వంశీ లాంటి నేతలు రాష్ట్రానికి అవసరమన్న పవన్**



అమరావతి,డిసెంబర్27( విభారె) : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ జనసేన పార్టీలో చేరారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులున్నాయి. అయితే తాను వైసీపీ ఎమ్మెల్సీగా ఉన్నందున అధికారికంగా కండువా కప్పించుకోలేదు. తన అనుచరులకు జనసేన కండువాలు కప్పించారు. తన వర్గానికి చెందిన కార్పొరేటర్లతో ఆయన జనసేన పార్టలో చేరిపోయారు. వంశీ కృష్ణ ఇపై సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుండడంతో.. నిన్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు.. వంశీని కలిసి చర్చలు జరిపారు. పార్టీ మారే ఆలోచన లేదని వంశీకృష్ణ తనకు చెప్పారని ఈ సందర్భంగా వెల్లడించారు.. దీనిపై మాత్రం వంశీ కృష్ణ స్పందించలేదు. కానీ, నేడు మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయానికి వైసీపీ ఎమ్మెల్సీ వంశీ కృష్ణ అనుచరులతో సహా వెళ్లి పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. వంశీతో నాకు 2009 నుంచే పరిచయం ఉందని పవన్ అన్నారు. ప్రజా రాజ్యం యువజన విభాగం యువరాజ్యం అధ్యక్షునిగా ఉన్నప్పటి నుంచి వంశీతో నాకు పరిచయం ఉందన్నారు. ఎమ్మెల్సీగా ఉండి కూడా వంశీ జనసేనలోకి వచ్చిన ఆయనని మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాను.. వంశీ తన సొంతింటికి వచ్చారు.. నచ్చింది.. వంశీ ఏ నమ్మకంతో జనసేనలోకి వచ్చారో.. ఆ నమ్మకం కొల్పోకుండా పార్టీ అండగా ఉంటుంది అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు.

## రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ :( విభారె) ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ( అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల లోగో, పోస్టర్, దరఖాస్తు ఫారంను విడుదల చేశారు.సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడారు."డిసెంబరు 28 నుంచి గ్రామాలు, పట్టణాలు, మున్సిపల్ వార్డుల్లో ఐదు పథకాలకు (మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత) సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తాం. ఎనిమిది పనిదినాల్లో గ్రామ సభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. జనవరి 7లోపు లబ్ధిదారుల వివరాలు సేకరించేందుకు యత్నిస్తున్నాం. అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించాలని నిర్ణయించాం. ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి న్యాయం చేసేందుకు యత్నిస్తుంది. ప్రతి మండలానికి తహసీల్దార్ బాధ్యత వహిస్తారు. ప్రతి అధికారి రోజూ రెండు గ్రామాలను సందర్శిస్తారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది.గడీల మధ్య జరిగిన పాలనను గ్రామాలకు తీసుకువస్తున్నాం. ప్రజావాణిలో సమస్య పరిష్కారం కాలేదని ఓ మహిళ మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసినట్లు తెలిసింది. బాధిత మహిళకు ఆయన ?లక్ష సాయం అందించారు. కేటీఆర్ దోచుకున్న కోట్ల రూపాయల్లో బాధితురాలికి ?లక్ష ఇచ్చారు. దోచుకున్న సొమ్ము మొత్తం ప్రజలకు చేరేలా చేస్తాం. గత ప్రభుత్వ హయాంలో 22 కొత్త కార్లు కొని దాచి పెట్టారు. మూడోసారి అధికారంలోకి వస్తే వాటిని వాడుదామనుకున్నారు.ఐటీఐఆర్ ప్రాజెక్టు వెనక్కి పోతే కేంద్రాన్ని నిలదీయలేదు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ. ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ లేకుండా పరీక్షల ప్రక్రియ జరగదు.



టీఎస్‌పీఎస్సీ సభ్యులు ఇప్పటికే రాజీనామాలు సమర్పించారు. గవర్నర్ నిర్ణయం తీసుకున్నాక కొత్త బోర్డును ఏర్పాటు చేసి ఛైర్మన్, సభ్యులను నియమిస్తాం. అనంతరం ఉద్యోగ నియామకాలు చేపడతాం. గ్రూప్- 2 పరీక్షలపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.మేడిగడ్డకు సంబంధించి న్యాయ విచారణ జరుగుతోంది. విచారణ తర్వాత ఎల్ అండ్ టీ, అధికారుల పాత్ర ఏమిటనేది తేలుతుంది. గత ప్రభుత్వ అవినీతిపై శ్వేతపత్రాలు విడుదల చేశాం. ?6.71లక్షల కోట్లు అప్పులు చేసి నిండా ముంచారు. పరిస్థితుల నుంచి తేరుకుని ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నాం. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబడతాం. రె విధించలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైంది. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్ల పరిస్థితిని ముందే ఊహించాం. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకుంటాం. నిధులు దుర్వినియోగం కాకుండా చూస్తే పథకాలకు ఉపయోగపడుతుంది" అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# సంపాదకీయం

గురువారం 28-12-2023

## న్యాయ వ్యవస్థలో సమూల మార్పులు

బ్రిటీష్ కాలం నుంచి అమల్లో ఉన్న ఐపీసీ-1860, సీఆర్‌పీసీ-1898, ఎవిడెన్స్ యాక్ట్-1872 చట్టాల స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మూడు కొత్త నేర న్యాయ బిల్లులకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపింది. భారతీయ న్యాయ(రెండో) సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష(రెండో) సంహిత, భారతీయ సాక్ష్య(రెండో) బిల్లులను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సభలో ప్రవేశపెట్టగా స్వల్ప కాలిక చర్చ అనంతరం మూజవాణి ఓటుతో బిల్లులను కేంద్ర సర్కార్ ఆమోదింపజేసుకొన్నది. లోక్‌సభలో విపక్షాలకు చెందిన 90 మందికి పైగా ఎంపీలను సస్పెండ్ చేసిన క్రమంలో ఈ బిల్లులను మోదీ సర్కార్ ఆమోదింపజేసుకోవడం గమనార్హం. కాగా, గతంలో తీసుకొచ్చిన మూడు బిల్లులపై పలు అభ్యంతరాలు వ్యక్తం అయిన నేపథ్యంలో ఇటీవల వాటిని వెనక్కు తీసుకొన్న కేంద్రం.. వెంటనే కొత్త ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.కొత్త బిల్లులు జరిమానాలు విధించే బదులు న్యాయం అందించడంపై దృష్టి పెడతాయని అమిత్‌షా పేర్కొన్నారు. వలస కాలం నాటి చట్టాల స్థానంలో తీసుకొచ్చిన ఈ బిల్లులు మానవ కేంద్రీకృత విధానంతో నేర న్యాయ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తాయన్నారు. వాటిల్లో శిక్షించాలనే ఉద్దేశం ఉందే తప్ప న్యాయం చేయాలనే అంశం లేదని పేర్కొన్నారు. కొత్త ప్రతిపాదిత బిల్లుల్లో ఉగ్రవాదానికి స్పష్టమైన నిర్వచనం ఉన్నదని, దేశద్రోహాన్ని నేరంగా తొలగించి, 'రాజ్యానికి వ్యతిరేకంగా నేరాలు' అనే కొత్త సెక్షన్‌ను ప్రవేశపెట్టామని తెలిపారు.పార్లమెంటు శీతకాల సమావేశాల్లో ఇటీవల ఆమోదించిన మూడు క్రిమినల్ లా బిల్లులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నుంచి ఆమోదం లభించింది. ద్రౌపది ముర్ము కొత్త క్రిమినల్ లా బిల్లులను ఆమోదించారు. దీంతో ఇండియన్ జస్టిస్ కోడ్, ఇండియన్ సివిల్ డిఫెన్స్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ బిల్లులు చట్టంగా మారడానికి మార్గం సుగమం అయింది.ఇండియన్ పీనల్ కోడ్ ని భారతీయ న్యాయ సంహిత , క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ని భారతీయ నాగరిక్ సురక్షా సంహిత , ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో భారతీయ సాక్ష్యా అధినీయం ద్వారా కొత్త చట్టాలను ప్రవేశపెడుతున్నారు. ఈ బిల్లులను పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో డిసెంబర్ 20న లోక్‌సభ, డిసెంబర్ 21న రాజ్యసభ ఆమోదించాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రవేశపెట్టిన ఈ బిల్లులను రాజ్యసభలో మూజువాణి ఓటుతో ఆమోదించారు.రాజ్యసభ ఛైర్మన్, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఈ బిల్లులపై మాట్లాడుతూ.. ఈ మూడు బిల్లులు.. భారతీయ సాక్ష్య సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత 2023, భారతీయ న్యాయ సంహిత 2023 బిల్లులు చరిత్ర సృష్టించే బిల్లులు అని అన్నారు. సభలో ఏకగ్రీవంగా ఆమోదించారని చెప్పారు. దేశ పౌరులకు హాని కలిగించే, విదేశీ పాలకులకు అనుకూలంగా ఉన్న క్రిమినల్ ప్రొసీజర్ వలసవాదుల నుంచి వచ్చిందని, ఇప్పుడు వాటి సంకెళ్ళకు విముక్తి లభించిందని అన్నారు.ఆ రోజు ఉభయ సభల నుంచి 141 మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేశారు. అలా డిసెంబర్ 20న దిగువ సభలో బిల్లులు ఆమోదం పొందాయి. ఇవి వలసరాజ్యాల కాలం నాటి క్రిమినల్ చట్టాలు అని, వీటిని పారద్రోలాల్సిన అవసరం ఉందని అప్పుడు అమిత్ షా అన్నారు.గత ఆగస్టు 11, 2023న, ఈ మూడు బిల్లులను మొదట పార్లమెంట్ లోక్ సభలో ప్రతిపాదించారు. అయితే, హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సవరణలు ప్రతిపాదించడంతో వాటి స్థానంలో తాజా వాటిని చేర్చాలని ఈ నెల ప్రారంభంలో నిర్ణయించారు.భారతీయ న్యాయ సంహితలో 358 సెక్షన్లు ఉంటాయి (ఎఖఅలో ఉండే 511 సెక్షన్‌లకు బదులుగా). ఈ చట్టంలో మొత్తం 20 వరకూ అదనంగా నేరాలను చేర్చారు. వాటిలో 33 సెక్షన్లకు జైలు శిక్షను పెంచారు. 83 నేరాలలో జరిమానాను పెంచారు. 23వ సెక్షన్ లో తప్పనిసరి కనీస పెనాల్టీ అమలు చేశారు. ఆరు నేరాలకు ఇక కమ్యూనిటీ సర్వీస్ పనిష్మెంట్ ఉంది. అయితే ఈ చట్టంలోని 19 సెక్షన్‌లు తొలగించారు. భారతీయ నాగరిక్ సురక్ష సంహితలో 531 సెక్షన్లు ఉంటాయి (అతీఖఅ లోని 484కి బదులుగా). చట్టం మొత్తం 177 ప్రొవిషన్స్ ద్వారా సవరించారు. తొమ్మిది కొత్త సెక్షన్లు, 39 కొత్త సబ్ సెక్షన్లు యాడ్ చేశారు. ప్రతిపాదిత చట్టంలో 44 కొత్త ప్రొవిషన్స్, క్లారిఫికేషన్లు ఉన్నాయి. టైమ్‌లైన్‌లు 35 పార్ట్స్ కి యాడ్ చేశారు. 35 లొకేషన్స్‌లో ఆడియో-వీడియో సపోర్ట్ అందించారు. చట్టంలోని ఈ కాలానికి అవసరం లేని మొత్తం 14 సెక్షన్‌లు తొలగించారు.భారతీయ సాక్ష్యా అధినియం ఇప్పుడు 170 ప్రొవిషన్స్ (పాతచట్టంలో 167 ప్రొవిషన్స్) కలిగి ఉంది. మొత్తం 24 సెక్షన్లు సవరించారు.

# కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న జగన్: టిడిపి

### మునిసిపల్ కార్మికుల సమ్మె కు టిడిపి మద్దతు.





విభారె న్యూస్ డిసెంబర్ 27 ఎమ్మిగనూరు.ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ పాదయాత్ర సమయంలో పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన మాట తప్పి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు మండిపడ్డారు. మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక మునిసిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెకు టిడిపి నేతలు మద్దతు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ పాదయాత్ర సమయంలో పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులర్ చేసి న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత విస్మరించడం మోసం చేయడమేనని ఆరోపించారు. గత నాలుగున్నర ఏళ్లుగా సహనం కోల్పోయే సమ్మెకు దిగారని గుర్తు చేశారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంలో ఘోరంగా విఫలం చెందారని మండిపడ్డారు. ఆప్కాస్ తీసుకువచ్చి కార్మికుల నోట్లో మట్టి కొట్టారని ఆవేదన చెందారు. ఆప్కాస్ ఫలితంగా చనిపోయిన కార్మికుల కుటుంబాలలో ఇతరులకు ఉద్యోగం వచ్చే అవకాశం లేదని ఆవేదన చెందారు. కనీస వేతనం 26 వేలు ఇవ్వకపోగా, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు దూరం చేశారని దుయ్యబట్టారు. కరోనా సమయంలో ఫ్రంట్ వారియర్స్ గా పని చేసి మరణించిన కార్మికులకు వారి కుటుంబాలను ఆదుకునేలా రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇంటింటి నుంచి చెత్త సేకరించే క్లాప్ వాహనాలను నిర్వహిస్తున్న సంస్థలకు ప్రభుత్వం సకాలంలో డబ్బులు ఇవ్వకపోవడంతో గత ఏడు నెలల నుండి వాహనాల డ్రైవర్లకు జీతాలు చెల్లించలేకపోయారని దీంతో వారి కుటుంబాలు ఆకలి కేకలతో అలమటిస్తున్నారని పేర్కొన్నారు. వీరికి జీవో నెంబర్ 7 ప్రకారం 18500 లు జీతాలు చెల్లించాలని కోరారు. కార్మిక సమస్యలు పరిష్కరించకపోవడంతో జగన్ సర్కార్ కు వ్యతిరేకంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం మొన్న అంగన్వాడీలు, నిన్న ఆశా వర్కర్లు, నేడు మున్సిపల్ కార్మికులు, రేపు వాలంటీర్లు సమ్మె చేస్తున్నారంటే పరిపాలన చేయడంలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ ఘోరంగా విఫలం చెందారని ఆరోపించారు. కార్మిక,కర్షక, ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న జగన్ కు ఓటమితో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. చర్చల పేరుతో కాలయాపన చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. జగన్ దిమ్మ తిరిగేలా కార్మికులు సమ్మెను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల సమ్మె ఖర్చుల నిమిత్తం మునిసిపల్ మాజీ కౌన్సిలర్ మాచాని శివకుమార్ ఆర్థిక సహాయం ను పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మునిసిపల్ మాజీ కౌన్సిలర్ మాచాని శివకుమార్, మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, తెలుగు మహిళా నాయకురాలు గోకారమ్మ, టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కె.యం.డి.జబ్బార్, ఆఫ్గాన్ వలి భాష, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, జగతాప్ జయపాల్, సిఐటియు నాయకులు రాముడు, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.రాజు, మునిసిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు అల్వాల నాగరాజు, కె. సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మె పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడాలి.

- ఎమ్మెల్యే ఇంటి ముట్టడి.
- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మద్దతు.

సంఘీభావం తెలుపుతున్న ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు.



ఎమ్మెల్యే అల్లునికి వినతిపత్రం అందిస్తున్న అంగన్వాడీలు.

విభారె న్యూస్ ఎమ్మిగనూరు డిసెంబర్ 27.అంగన్వాడీల సమ్మె పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి విడనాడి ఇచ్చిన మాట నిలబెట్టుకుని సమ్మెను విరమింప చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుణశేఖర్ నారాయణ మండల కార్యదర్శి తిమ్మన్న సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు గోవిందు రాముడు, ఏఐటీయూసీ తాలూకా వి తిమ్మ గురుడు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి గోవర్ధనమ్మ అర్బన్ కార్యదర్శి ఎస్ నాగలక్ష్మి శైలజ నాగ శిరోమణి కృష్ణవేణి పేర్కొన్నారు.బుధవారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సమైక్య ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె 16వ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఇంటి ముట్టడి కార్యక్రమంలో భాగంగా తాసిల్దార్ కార్యాలయం నుండి భారీగా ర్యాలీ ఇంటికి వెళ్ళగా స్థానికంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి లేకపోవడంతో ఎమ్మెల్యే అల్లుడు మాజీ మండల ఉపాధ్యక్షులు బసిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సమపై చర్చల్లో పాల్గొనడం ఆమె నిర్లక్ష్యానికి దర్పణం పడుతుందన్నారు. అంగన్వాడి వేతనాలు పెంచాలని గ్రాడ్యుటీ సౌకర్యం కల్పించాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శైలజ తులసి మేరీ పద్మలత గ్రేసమ్మ నాగలక్ష్మి నిర్మల గౌసియా భాను సునీత బండలతా సుమిత్ర అత్తరు భాను జయమ్మ పార్వతి సునీత శంషాద్ భాను రాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాయలసీమ జోన్ ఇంచార్జ్ యన్.యం.డి.ఫయాజ్ ఆత్మకూరు స్వర్ణకారుల సత్కారం



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 27-ముస్లిం స్వర్ణకార సంఘం కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా ఉండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ముస్లిం స్వర్ణకార సంఘం ఎన్నికల కన్వీనర్ గా ఒకే రోజు ఆంధ్రప్రదేశ్ లోని 17 ఊర్లలో ఎలక్షన్ జరిపారు అదే కాకుండా బీదవారికి దుప్పట్లు పంచడం అన్నదాన కార్యక్రమం చేయడం అవసరం ఉన్నవారికి బ్లడ్ ఇయ్యడం మరెన్నో మంచి మంచి కార్యక్రమాలు చేసి మంచి పేరు సాధిస్తూ ఈరోజు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాయలసీమ జోన్ ఇన్చార్జిగా ఎన్నికవ్వడం చాలా సంతోషకరంగా ఉంది ఇలానే మరెన్నో పదవులు పొందాలని ఆ దేవున్ని కోరుకుంటూ మన యన్.యం.డి.ఫయాజ్ గారికి ఆత్మకూరు పట్టణ స్వర్ణకార సంఘం తరుపున సత్కరించడం జరిగింది....×

# భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి వెళ్లకుండా అఖిలప్రియను అడ్డుకున్న పోలీసులు

దొర్నిపాడు మండలంలో ఎమ్మెల్యే కూడా పర్యటిస్తుండడంతో


ముందస్తు చర్యగా పోలీసుల చర్యలు

నిరసన వ్యక్తం చేసిన భూమా అఖిలప్రియ

పట్టుబట్టి భవిష్యత్తు గ్యారెంటీకి వెళ్లిన భూమా అఖిలప్రియ

ప్రజలను కలవనీయకుండా పోలీసులతో అడ్డుకుంటారా

ఎమ్మెల్యే గంగుల నాని పై తీవ్ర విమర్శలు చేసిన భూమ అఖిల ప్రియ



భూమా అఖిలప్రియ తో మాట్లాడుతున్న సిఐ హనుమంతు నాయక్



అఖిలప్రియ వాహనాన్ని చుట్టుముట్టిన పోలీసులు

ఆళ్లగడ్డ, ప్రతినిధి డిసెంబర్ 27 విభారె న్యూస్ :- భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా దొర్నిపాడు మండలంలోని భాగ్యనగరం గ్రామంలో పర్యటించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియను ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతు నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు చింతకుంట్ల సమీపంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పోలీసుల మధ్య వాగ్వి వివాదం జరిగింది. తాను ప్రజలతో కలిసేందుకు వెళ్తున్నానని దానికి మీ అనుమతి తీసుకోవాలనా అని ఆమె ప్రశ్నించారు. తాను వెనక్కు వెళ్లే ప్రసక్తే లేదని భూమా అఖిలప్రియ పోలీసులకు స్పష్టం చేశారు. పోలీసుల చర్చల అనంతరం ఆమె భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి భాగ్యనగరం వెళ్లారు. అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ నా వాళ్ళతో కలిసేనీదుకు వంద మంది పోలీసులతో అడ్డుపడుతున్నారని ఆమె ఆరోపించారు. నేను ఏమి తప్పు చేశానని పోలీసులు నాకు అడ్డుపడుతున్నారని ఆమె ప్రశ్నించారు. వైకాపా వాళ్లు పోలీసులను వాడుకుంటున్నారని ఆమె అన్నారు. ప్రశాంతంగా ప్రజలను కలిసేనీదుకు వెళుతుంటే నాకు వస్తున్నా ఆదరణను చూసి వైకాపా వాళ్లు తట్టుకోలేకపోతున్నారని అఖిలప్రియ ఎద్దేవా చేశారు. పోలీసుల బందోబస్తు లేకుండా మీరు తిరగగలరా అని ఆమె ఎమ్మెల్యేను ప్రశ్నించారు. ఎమ్మెల్యేకు పోలీసుల బందోబస్తు ఇస్తున్నారని, మాకు ఏమీ ప్రొటెక్షన్ ఇవ్వడం లేదని భూమా అఖిలప్రియ ఆరోపించారు. ప్రజలు కట్టే పన్నులతోనే ప్రభుత్వం జీతాలు ఇస్తోందని ఆమె అన్నారు. ప్రజలను తాను కలిసేందుకు ముందస్తు అనుమతి తాను పోలీసులు నుండి తీసుకోవాలా అని అఖిలప్రియ అన్నారు. గ్రామాలకు వెళ్లకుండా ఆపడం తగదన్నారు. తాను అన్నిటికి సిద్ధమై వచ్చానని, కేసులకు భయపడేది లేదని ఆమె స్పష్టం చేశారు. జగన్ ను చూసి మీకు ఓట్లు వేశారు. కానీ మీ ముఖాలు చూసి కాదన్నారు. ఏమన్నా అంటే ఫ్యాక్షనిజం చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని, మీరు చేసేది ఫ్యాక్షనిజం కాదని, రౌడీయిజం, గుండాయిజం అని అఖిలప్రియ ఘాటుగా విమర్శించారు. ఆడపిల్లను అడ్డుకునేందుకు పోలీసులను వాడుకుంటున్నారా నీవు ఎమ్మెల్యేగా అన్ ఫిట్ అని అఖిలప్రియ విమర్శించారు. శాంతి భద్రతల సమస్య ఉంటే పోలీసులు ముందుగానే నోటీసులు అందజేయాలని ఆమె అన్నారు. ఇకనుండి ఎమ్మెల్యే తిరిగే గ్రామాలే తాను పర్యటిస్తారని తగ్గేదే లేదన్నారు. మీ ఇంట్లో అవినీతి జరుగుతా ఉంటే నీవు ఆపలేకపోయావని భూమా అఖిలప్రియ ఆరోపించారు. భాగ్యనగరం గ్రామంలోకి నీవు ఎలా వస్తావో నేను ఇక్కడే ఉంటానని అఖిలప్రియ ఘాటుగా హెచ్చరించారు

# నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం.

విభారె న్యూస్ డిసెంబర్ 27 ఎమ్మిగనూరు.గురువారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కౌన్సిల్ హాలులో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం జరుగునని, సమావేశమునకు సభ్యులందరూ హాజరుకావాలని చైర్మన్ రఘు తెలిపారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలి.- ఆప్టా.

విభారె న్యూస్ డిసెంబర్ 27 కర్నూలు (జిల్లా ప్రతినిధి).రాష్ట్ర విద్యా శాఖ లో సమగ్ర శిక్ష లో పని చేసే ఉద్యోగుల సేవలు ప్రస్తుతం చాలా కీలకంగా వున్నాయి. అట్టి వారు ఈ నెల 19 వ తేదీ నుండి సమ్మె లో ఉన్నారు.దాని వలన విద్యా శాఖ లో ముఖ్యంగా మండల విద్యాధికారి నిర్వహణ లో వుండే ప్రాథమిక విద్య లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. కాబట్టి సమగ్ర శిక్ష లో పని చేయుచున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ లను మానవత్వం తో వెంటనే పరిష్కారం చూపాలని ఆప్టా రాష్ట్ర అధ్యక్షుడు ఏ జి ఎస్ గణపతి రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రకాష్ రావు లేఖ ద్వార గౌరవ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కి, విద్యా శాఖ మంత్రి వర్యులు బొత్స సత్యనారాయణ కి, రాష్ట్ర విద్యా శాఖ అధికారులకు వేర్వేరుగా లేఖల ద్వారా ప్రాతినిద్యం ఇవ్వడం జరిగింది.రాష్ట్రం లో సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ ల కొరకు వారు చేస్తున్న సమ్మెకు సంపూర్ణ ఆంద్ర ప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) సంపూర్ణ మద్దతు తెలియచేయటము జరగింది.

# ఉనికి కోసం ఆరాటం

విజయవాడ, డిసెంబర్ 27, ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఉందా? లేదా? అనే డౌట్‌కు చెక్ పెడుతూ స్ట్రాటెజీస్‌కు క్లాప్ కొట్టింది కాంగ్రెస్ హైకమాండ్. ఏపీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా మాణిక్యం ఠాకూర్‌కు బాధ్యతలు అప్పగించారు. కర్ణాటక, తెలంగాణలో పవర్ చేజిక్కింది. అంతే వైట్ నాట్ ఏపీ? అంటూ రాహుల్ గాంధీ బెల్ మోగించారు. తెలంగాణ ఎన్నికల టైమ్ నుంచే ఆయన ఇప్పుడు ఏపీపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. రాహుల్ మాట రీసౌండ్ ఇవ్వడమే కాకుండా ఏపీ కాంగ్రెస్‌లో కదలిక కన్పించింది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటనలు, బెజవాడలో పొలిటికల్ ఎఫైర్స్ మీటింగ్, ఇలా చాన్నాళ్ల తరువాత ఢిల్లీతో ఫోన్-ఇన్‌ల పర్వం మొదలైంది.రాహుల్ ఏపీపై ప్రధానంగా దృష్టి పెట్టడంతో రీసెంట్ టైమ్‌లో యాక్టివిటీ పెరిగింది. అందుకు నిదర్శనంగా హైకమాండ్ నుంచి ఏపీ కాంగ్రెస్ నేతలకు లేటెస్ట్‌గ పిలుపు వచ్చింది. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో సమాలోచనలు జరుగనున్నాయి. ఏపీపై రాహుల్ స్పెషల్ ఫోకస్ పెట్టారనదీ క్లియర్. మరి ఏపీ స్పెషల్ స్టేటస్ ప్రధాన అజెండాగా ఉండబోతుందా? కర్ణాటకలో ఐదు.. తెలంగాణలో ఆరు.. ఏపీలో ఎన్ని గ్యారెంటీలు ఉంటాయి..? అనేదీ ఆసక్తికరంగా మారింది.కర్ణాటక, తెలంగాణ ఎన్నికల్లో రాహుల్ ప్రియాంక విస్తృతంగా పర్యటించారు. పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఇక ఏపీలో కూడా రాహుల్. ప్రియాంక పర్యటనలు ఉంటాయని ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు ఇప్పటికే చెప్పారు. రాహుల్ దిశా నిర్దేశంతో ఏపీ కాంగ్రెస్‌లో చాన్నాళ్ల తరువాత జోష్ కన్పిస్తోంది. ఏపీలో కాంగ్రెస్? సెంట్రల్‌లో ఇండియా కూటమి గెలుపు ఖాయమనే ధీమా విన్పిస్తోందిలా. ఏపీలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరొగచ్చిన ఉండవల్లి నుంచి పాజిటివ్ వైబ్స్ , కామ్రేడ్ నారాయణ పొత్తు రాగం తెరపైకి రానే వచ్చాయి.మొత్తానికి చాన్నాళ్ల తరువాత ఏపీ కాంగ్రెస్ చర్చల్లో తళుక్కుమంటోంది. జనవరి మొదటి వారంలో మంచి ముహూర్తం చూసుకొని ఢిల్లీ వేదికగా షర్మిల కాంగ్రెస్‌లో చేరబోతున్నారు. అనంతరం ఎన్నికల సమయం నాటికి కీలకమైన బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని అంటున్నారు. ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ టీడీపీ జనసేన కూటమి హోరాహోరీగా పోటీ పడుతున్నాయి. గెలుపు విషయంలో ఎవరి ధీమాలో వాళ్లు ఉన్నారు. బీజేపీ ఉన్నప్పటికీ పోటీలో లేదని చెప్పుకోవాల్సి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్‌లోకి షర్మిల వెళ్లడంతో ద్వారా పార్టీకి ఎంత వరకు మేలు జరుగుతుందనే చర్చనీయాంశం. తెలంగాణలో విజయం సాధించిన కాంగ్రెస్ ఏపీలో కూడా పార్టీని బలోపేతం చేయాలని భావిస్తోంది. తమ ఓటు బ్యాంకు జగన్‌కు వెళ్లిపోయిందని గ్రహించిన హస్తం నేతలు ఇప్పుడు షర్మిలను చేర్చుకొని ఆ ఓటు బ్యాంకు తిరిగి పొందాలని భావిస్తున్నారు. అసలు తెలంగాణ ఎన్నికలకు ముందే షర్మిల కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారనే టాక్ వచ్చింది. తెలంగాణ కాంగ్రెస్ నుంచి కొందరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో జాయినింగ్‌ను వాయిదా వేశారు. షర్మిలను పార్టీలో చేర్చుకుంటే తెలంగాణలో వ్యతిరేకత వస్తుందని చెప్పడంతో వెనక్కి తగ్గారు. ఇప్పుడు అక్కడ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున ఆ ప్రక్రియను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నారు. షర్మిలను కాంగ్రెస్ పార్టీలోకి రప్పించే అంశంపై ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేతోపాటు సోనియా, రాహుల్‌తో సమావేశాలు ముగిసినట్టు చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్‌ను జగన్ వీడటం, విభజన నిర్ణయం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి చెందిన ప్రధానమైన ఓటు బ్యాంకు వేర్వేరు పార్టీల్లోకి వెళ్లిపోయింది. ప్రధానంగా వైఎస్ఆర్ కాంగ్రెస్‌లోకి వెళ్లింది. ఇప్పుడు తిరిగి ఆ ఓటు బ్యాంకు పొందటానికి కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పలు నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలను మారుస్తున్నారు. దీని కారణంగా అసంతృప్తులు పెరిగిపోతున్నారు. చాలా మంది నేతలు వేర్వేరు పార్టీల వైపు చూస్తున్నారు. కొందరు టీడీపీ, జనసేన, బీజేపీలోకి వెళ్లలేక వైసీపీలో ఉండలేక ఉక్కపోత అనుభవిస్తున్నారు. అలాంటి వారందరి కోసం కాంగ్రెస్ ప్లాట్‌ఫామ్ రెడీ చేస్తోందని టాక్ నడుస్తోంది. ఇప్పుడు జగన్ వైఖరి నచ్చక, ఆయనతో ఉండలేక వేరే పార్టీల్లోకి వెళ్లలేని వారంతా కాంగ్రెస్ వైపు చూస్తారని అధినాయకత్వం భావిస్తోంది. ఇప్పుడు నాయకులతో అది సాధ్యమయ్యేది కాదని... షర్మిల లాంటి ఫేస్ ఉంటే కచ్చితంగా వారంతా కాంగ్రెస్ వైపు చూస్తారని అంచనా వేసుకుంటున్నారు.

# అభ్యర్థుల ఎంపికపై మల్లగుల్లాలు



విజయవాడ, డిసెంబర్ 27, జనసేన అధినేత పవన్ కల్యాణ? ఈసారి ఎలాగైనా ప్రభుత్వంలో కీలక భూమిక పోషించాలని భావిస్తున్నారు. అందుకోసం ప్రతి అడుగు ఆచితూచి వేస్తున్నారు. అభ్యర్థుల ఎంపికలోనూ స్పష్టమైన వైఖరితో ముందుకు వెళుతున్నారు. ఎక్కువ సంఖ్యాబలంతోనే జనసేన అసెంబ్లీలోకి కాలుమోపాలన్న లక్ష్యంతో ఆయన పనిచేస్తున్నారు. ఇందుకోసం అన్ని రకాలుగా ఆయన ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అభ్యర్థుల ఎంపికలోనూ ఆయన ప్రత్యేకంగా సర్వేలు చేయించుకుంటూ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందరూ ప్రచారం చేస్తున్నట్లు కేవలం ఇరవై సీట్లనే టీడీపీ పొత్తులో భాగంగా ఇస్తే కుదరదని చెప్పేందుకు కూడా ఆయన సిద్ధపడుతున్నట్లు సమాచారం. తనకు ప్రత్యేకంగా బలమున్న స్థానాలను పొత్తులో భాగంగా వదులుకునేందుకు కూడా జనసేనాని ఇష్టపడటం లేదు.అన్ని సామాజికవర్గాలకు ప్రాధాన్యత కల్పించాలన్న యోచనలో పవన్ ఉన్నారు. రాజ్యాధికారానికి దూరంగా ఉన్న వర్గాలు, కులాల వారికి రాజకీయ సాధికారతతోనే ముందుకు తీసుకెళ్లాలన్న కృతనిశ్చయ్యంతో పవన్ ఉన్నారంటున్నారు. ఇప్పటికే అభ్యర్థుల ఎంపికలో ఆయన అనేక కసరత్తులు ప్రారంభించారు. ఈ నెల 14వ తేదీ నుంచి అభ్యర్థుల ఎంపికపై అధ్యయనం చేస్తున్న పవన్ కల్యాణ్ ఇప్పటికే ఇరవై స్థానాలకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక పూర్తయినట్లు తెలిసింది. ఇది మొదటి విడత మాత్రమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏపీలోని ఎనభై నుంచి ఎనభై ఐదు స్థానాలపై అధ్యయనం చేసి జనసైనికులు సంతృప్తిపడేలా సీట్లు దక్కేలా పవన్ ప్లాన్ చేసుకుంటున్నారని విశ్వసనీయంగా అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. ప్రజారాజ్యం నుంచి తనతో కలసి నడిచిన వారికి అన్యాయం చేయకూడదన్న లక్ష్యంతో పవన్ ఉన్నారంటున్నారు. అదే జరిగితే టీడీపీ ఇరవై నుంచి ఇరవై ఐదు స్థానాలతో సరిపెడితే సరిపోదు. అందుకు పవన్ కల్యాణ్ ఒప్పుకునే అవకాశాలు కూడా ఉండవనే తెలుస్తోంది. కనీసం నలభై నుంచి నలభై ఐదు స్థానాల్లో విజయం తధ్యమని సర్వేల్లో తేలిందని చెబుతున్నారు. అదే సమయంలో మరో 30 స్థానాల్లో జనసేన విజయానికి చేరువలో ఉందని పవన్ కల్యాణ్ కు అందిన నివేదికల్లో స్పష్టమయిందని తెలుస్తోంది. తెలంగాణ ఎన్నికల్లో కూకట్‌పల్లిలో ఒకరోజు పవన్ కల్యాణ్ పర్యటిస్తేనే నలభైవేల ఓట్లు వచ్చాయని గుర్తు చేస్తునారు. అందుకోసమే తక్కువ ఇస్తే తీసుకునేందుకు పవన్ సిద్ధంగా లేరని తెలుస్తోంది. గౌరవప్రదమైన సంఖ్య పొత్తులో భాగంగా వస్తేనే అడుగు ముందుకు పడుతుందన్న ఆలోచనలో జనసేనాని ఉన్నారని చెబుతున్నారు. తొలి నుంచి పవన్ కల్యాణ్ చెబుతున్నట్లుగా ఆయన ఒక వ్యూహం ప్రకారమే ముందుకు వెళుతున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు కూడా అంగీకరించేలా పవన్ కల్యాణ్ సీట్లలో బలాబలాలను లెక్కలతో సహా వివరించేందుకు సిద్ధపడుతున్నారని విశ్వసనీయంగా తెలుస్తోంది. అన్ని కులాల వారినీ సంతృప్తి పర్చేలా అభ్యర్థుల ఎంపిక ఉంటుందని చెబుతున్నారు. రెండు పార్టీలు కలిసినా ఓట్లు బదిలీ కావాలంటే ఇరు పార్టీల సీట్ల సంఖ్య చాలా ముఖ్యమవుతుంది. తగినన్ని సీట్లలో పోటీ చేస్తేనే రెండు పార్టీల నుంచి మరొకరికి ఓట్లు బదిలీ అయ్యే అవకాశాలున్నాయి. ఇదే విషయాన్ని చంద్రబాబుతో జరగనున్న సమావేశంలో పవన్ స్పష?టం చేయనున్నట్లు తెలిసింది. తక్కువ సీట్లు తీసుకుని త్యాగం చేసే పరిస్థితుల్లో జనసేన లేదన్న సంకేతాలను ఇప్పటికే పవన్ కల్యాణ? సైకిల్ పార్టీ అధినేతకు పంపినట్లు సమాచారం. త్యాగాలు ఒకరు మాత్రమే చేస్తే సరిపోదని, రెండు వైపుల నుంచి ఉండాలన్నది పవన్ ఆకాంక్షగా చెబుతున్నారు. మొత్తం మీద ఒక వ్యూహం ప్రకారమే పవన్ కల్యాణ్ పొత్తులో భాగంగా సీట్లను ఖరారు చేసే పనిలో ఉన్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇప్పుడు పవన్ ను కాదని టీడీపీ కూడా వేరే దారి చూసుకోలేని పరిస్థితిలో పవన్ చంద్రబాబును నెట్టేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. మరి పవన్ కల్యాణ్ సీట్ల సర్దుబాటు విషయంలో ఎలాంటి అడుగు వేస్తారోనన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో నెలకొంది.

# ప్రశాంత్ తో టీడీపీకి లైఫ్ వచ్చేనా



విజయవాడ, డిసెంబర్ 27, ఆ మధ్య కేటీఆర్ తో ఇంటర్వ్యూ చేస్తున్నప్పుడు అసలు మీకు పొలిటికల్ స్ట్రాట జిస్టులతో అవసరమేంటి? మీరు ఏం చేయాలో కూడా వాళ్లే చెబితే ఇక మీరు ఎందుకు? ప్రజలకు, మీకు మధ్య మూడోవాడు దూరి ఏం చేయాలో చెబుతుంటే ప్రజాప్రతినిధులుగా మీరు ఎన్నికవ్వడం దేనికి? అని ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ ప్రశ్నించాడు. ఇది ఒక రకంగా డిబేటబుల్ ప్రశ్న. కానీ ఇదే రాధాకృష్ణ కు త్వరలోనే అటువంటి ఒక పొలిటికల్ స్ట్రాటజిస్ట్ తన కు అత్యంత ఇష్టమైన చంద్రబాబు నాయుడు కు పని చేస్తాడని ఊహించి ఉండడు కావచ్చు. ఎందుకంటే త్వరలోనే ఏపీలో ఎన్నికలు జరగబోతున్నాయి కాబట్టి.. తనకు ఇప్పుడు విజయం అనివార్యం కాబట్టి.. చంద్రబాబు నాయుడు బిహారీ పీకే తలుపు తట్టాడు. వాస్తవానికి పీకే అంత ఫామ్ లో లేడు. పైగా ఐ ప్యాక్ నుంచి బయటికి వచ్చానని అప్పట్లోనే చెప్పాడు. అయితే మొన్నటిదాకా ఇదే ప్రశాంత్ కిషోర్ జగన్మోహన్ రెడ్డికి పనిచేశాడు. 2019 ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రావడానికి ప్రశాంత్ కిషోర్ తెరవెనుక భారీ కసరత్తు చేశాడు.అయితే అప్పట్లో కోడి కత్తి వ్యవహారం తెరపైకి వచ్చినప్పుడు ప్రశాంత్ కిషోర్ ను చంద్రబాబు నాయుడు పలు విధాలుగా ఆరోపించాడు. ఆయన బిహారి వ్యక్తి అని, అటువంటి వ్యక్తి ఇస్తున్న సలహాలతో రేపు జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అదేవిధంగా అవుతుందని అప్పట్లో ఆరోపించాడు. ఆ తర్వాత సీన్ కట్ చేస్తే అదే బిహారీ వ్యక్తి అవసరం ఇప్పుడు చంద్రబాబుకు పడింది. దీనినే కర్మ సిద్ధాంతం అంటారు కావచ్చు. కానీ చంద్రబాబు నాయుడు గత ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పీకే తలుపు తట్టాడు కావచ్చు. ఇక్కడ ప్రశాంత్ కిషోర్ అంతా ఫామ్ లో లేడు. ఎందుకంటే ఆయన గతంలో పనిచేసిన వారంతా ఓటమి బాట పట్టారు. పంజాబ్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి సలహాదారుగా పనిచేశాడు. అక్కడ జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. తర్వాత కర్ణాటక ఎన్నికల్లోనూ తన మార్క్ పైత్యాన్ని ప్రదర్శిస్తే బయటికి వెళ్లిపో అని కాంగ్రెస్ పార్టీ పంపించేసింది. 2014 ఎన్నికల్లో బిజెపికి పని చేసిన ప్రశాంత్ కిషోర్ ను.. కొంతకాలానికి నరేంద్ర మోడీ బయటికి పంపించాడు. ప్రశాంత్ కిషోర్ గ్రూపులో గతంలో పనిచేసిన రాబిన్ శర్మ, ఇతర వ్యక్తులు వేరు కుంపట్లు పెట్టుకున్నారు.. ప్రస్తుతానికి టీడీపీ సోషల్ మీడియా విభాగాన్ని రాబిన్ శర్మ పర్యవేక్షిస్తున్నారు. సునీల్ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను చూస్తున్నారు. మొన్నటి కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆయనే తన భుజస్కందాల మీద మోసారు. ఇప్పుడు మహారాష్ట్ర బాధ్యతలు కూడా ఆయనకే అప్పగించారని తెలుస్తోంది. ఇప్పుడు ఇక ఏపీలో రిషి రాజు అనే వ్యక్తి అక్కడి అధికార వైసిపికి పనిచేస్తున్నాడు. ఇతర మాత్రమే కాకుండా ప్రణయ్ రాయ్ అనే ప్రసిద్ధ జర్నలిస్టు తో కలిసి జగన్మోహన్ రెడ్డి చాలా లోతైన సర్వే నిర్వహించాడు. అయితే ఎక్కడైతే ప్రజాభిమానాన్ని చూరగొనడంలో విఫలమైన ఎమ్మెల్యేలను జగన్ వెంట వెంటనే మార్చేస్తున్నాడు. ఇది ఇటీవలి ఎన్నికల్లో కేసీఆర్ కు చేతకాలేదు. దాన్ని జగన్మోహన్ రెడ్డి చేతల్లో చూపిస్తున్నాడు. అయితే ఈ చర్యలు వైసీపీకి మళ్ళీ అధికారాన్ని కట్టబెడతాయా అంటే? ఎస్ అని చెప్పలేని స్థితి.వాస్తవానికి పీకే ను గతంలో బిహారి డెకాయిట్ అని చంద్రబాబు తిట్టాడు. కానీ అదే పీకేతో ప్రస్తుతం ఏపీలో పని చేయబోతున్నాడు. ఈ పీకే మాత్రం ఏం తక్కువ కాదు.. ఎక్కడైతే అధికారంలోకి వస్తుంది అని అనుకుంటాడో ఆ పార్టీకి వ్యూహ కర్తగా మారిపోతాడు. వెంటనే అక్కడ తన మార్క్ వ్యూహాలను అమలు చేయడం మొదలుపెడతాడు. విజయాన్ని తన ఖాతాలో వేసుకుంటాడు. తమిళనాడులో డీఎంకే అధికారంలోకి వస్తుందని తెలిసి ఆ పార్టీకి వ్యూహకర్తగా మారిపోయాడు. సేమ్ బెంగాల్లో కూడా అలాగే.. ఇదే ప్రశాంత్ కిషోర్ పంజాబ్లో కాంగ్రెస్ కు పని చేస్తే అది అట్టర్ ఫ్లాఫ్ అయింది. మొన్నటికి మొన్న అసెంబ్లీ ఎన్నికలకు ముందు భారత రాష్ట్ర సమితితో కొద్దిరోజులు ట్రావెల్ చేశాడు.. కానీ కెసిఆర్ ఇద్దరి కంటే చాణక్యుడు కాబట్టి బయటికి తరిమేశాడు..సో ఇన్ని విషయాలు తెలిసి కూడా చంద్రబాబు పీకే ను ఎందుకు నమ్ముకున్నాడు? తెరవెనుక ఏవైనా వ్యవహారాలు నడిపిస్తున్నాడా? ఇండియా కూటమిలో యాక్టివ్ గా లేడు. ఎన్డీఏ కూటమిలోకి రానివ్వడం లేదు. సో పీకే ద్వారా ఏమైనా మంత్రాంగం నెరుపుతున్నాడా? ఈ ప్రశ్నలకు కాలమే సమాధానం చెప్పాలి. అన్నట్టు టిడిపి సోషల్ మీడియాను రాబిన్ శర్మ నడిస్తున్న నేపథ్యంలో.. ప్రశాంత్ కిషోర్ అతడు కలిసి పనిచేయగలుగుతారా? అనేది కూడా ఒకింత అనుమానమే. మరి ఈ పీకేతో ఎన్నికల గోదావరి చంద్రబాబు ఎలా ఈదుతాడో మరి?!

# ఛలో ఆంధ్రా ఊటీ

విశాఖపట్టణం, డిసెంబర్ 27, ఆంధ్రా ఊటి అరకులోయ కాశ్మీర్‌ను తలపిస్తోంది. భానుడి లేలేత కిరణాలతో మంచుకొండలు మిరుమిట్లు గొలుపుతున్నాయి. మరోవైపు కొండలపై దట్టంగా అలముకున్న పొగ మంచు నురగలు కక్కుతున్న పాలసముద్రాన్ని తలపిస్తోంది. అల్లూరి జిల్లా ఏజెన్సీ లో దట్టంగా కురుస్తున్న పొగమంచు సోయగాలతో ప్రకృతి పర్యాటకులను రారమ్మంటోంది. వీకెండ్ కు తోడు క్రిస్మస్ వరుస సెలవు దినాలు కావడంతో పర్యాటకులు అరకువైపు పరుగులు తీస్తున్నారు. మేఘాల కొండలైన వంజంగి, మాడగడ కు పర్యాటకులు పోటెత్తారు. ముందే వచ్చిన సీజన్ తో ఎంజాయ్ చేస్తున్నారు సందర్శకులు. పాడేరు ప్రాంతంలోని వంజంగి మేఘాల కొండ తో పాటు.. అరకు లోయలోని మాడగడ మేఘాల కొండల్లో పాల సముద్రాన్ని తలపించేలా పొగ మంచు కొమ్ముకుంది. ఇక్కడి సుందర దృశ్యాలు చూసేందుకు జనం క్యూ కడుతున్నారు. సూర్యోదయం వేళ కొండల మధ్య లోయలో పాల సముద్రాన్ని తలపిస్తున్న మేఘాల అందాలను ఆస్వాదిస్తున్నారు సందర్శకులు. పొగమంచుతో పాటు చల్లనిగాలులు తోడవడంతో కూల్ వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తున్నారు పర్యాటకులు. అరకు, పాడేరు, చింతపల్లి ఏజెన్సీలకు క్యూ కడుతున్నారు సందర్శకులు. తెల్లవారు జాము నుంచే మాడగడ, వంజంగి వ్యూ పాయింట్ల తో పాటు లంబసింగిలో సందర్శకులు సందడి చేశారు.సూర్యోదయంలో అద్భుతమైన దృశ్యాలను చూస్తూ సెల్ఫీలలో బంధిస్తూ కేరింతలు కొట్టారు. మాడగడలో పర్యాటకలను ఆకట్టుకునేందుకు ప్రత్యేకంగా దింసా నృత్యాలను ఏర్పాటు చేశారు. వందలాది గా వాహనాలు అరకుకు తరలి వస్తుండడంతో ఘాట్ రోడ్లలో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. టూరిస్ట్ లు అధికంగా రావడంతో అద్దె గదులకు బాగా డిమాండ్ ఏర్పడింది. ప్రభుత్వ, ప్రయివేటు హోటళ్లు పూర్తిగా నిండి పోతున్నాయి. రూములు దొరక్క చాలామంది ఖాళీ ప్రదేశాల్లో చిన్న చిన్న గుడారాలు వేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. పర్యాటకులు చలి మంటలు వేసుకొని రోడ్లపై గడుపుతున్నారు. మరికొందరు వాహనాల్లోనే రాత్రి గడుపుతున్నారు. ఈ మధ్యకాలంలో ఇంత భారీ స్థాయిలో పర్యాటకులు సందర్శనకు రావడం ఇదేనని చిరువ్యాపారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




# తిరుమలలో పెరిగిన ఆదాయం

తిరుమల, డిసెంబర్ 27, తిరుమలలో కొలువైన వేంకటేశ్వరుడి దర్శనానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. ఏడుకొండల వాడిని దర్శించుకుని తరలించిపోతుంటారు. సాధారణ రోజుల్లోనే రద్దీ ఎక్కువగా ఉండే తిరుమలలో... ప్రత్యేక సందర్భాలు వచ్చినప్పుడు ఇంకా పెద్దసంఖ్యలో తరలివస్తారు భక్తులు. తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు పోటీపడతారు. ప్రస్తుతం తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలు జరుగుతున్నాయి. దీంతో... ఉత్తర ద్వార దర్శనం నుంచి తిరుమల వెంకటేశ్వరుడిని దర్శించుకునేందుకు తరలివస్తున్నారు భక్తులు. ఈనెల 23 నుంచి ప్రారంభమైన వైకుంఠ ద్వార దర్శనాలు.... జనవరి 1 వరకు కొనసాగుతాయి. వైకుంఠ ఏకాదశి రోజు 67వేల 909 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా... వైకుంఠ ద్వాదశి నాడు 63,519 మంది దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి నాడు టీటీటీ హుండీ ఆదాయం 2.5 కోట్లు రాగా... వైకుంఠ ద్వాదశి నాడు(ఆదివారం) నాడు రికార్డు స్థాయిలో శ్రీవారి హుండీ ఆదాయం 5.05 కోట్లు వచ్చింది. అంటే... వైకుంఠ ఏకాదశి, ద్వాదశి రోజుల్లో రికార్డు స్థాయిలో 7.68 కోట్ల హుండీ ఆదాయం వచ్చింది. ఆ తర్వాత... వైకుంఠ ద్వాదశి నాడు(ఆదివారం) మాత్రమే శ్రీవారి హుండీ ఆదాయం భారీగా వచ్చింది. ఒక్క రోజే రూ.5.05 కోట్లు వసూలు అయ్యింది. చాలారోజుల తర్వాత రికార్డు స్థాయిలో తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం సమకూరింది. భక్తుల రద్దీ పెరగడంతో ఆదాయ కూడా భారీగా పెరిగింది. ఇక... ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శిస్తే సమస్త పుణ్యపరంపరలు చేకూరుతాయని భక్తుల విశ్వాసం. అందుకే... వైకుంఠ ద్వార దర్శనాల వేళ తిరుమలలో రద్దీ విపరీతంగా పెరుగుతోంది.

## బంటకుంట గ్రామం లో జరిగిన శ్రీ మారికంభ దేవి దేవర మహోత్సవంలో పాల్గొన్న మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి



కౌతాళం మండలం (విభారె న్యూస్ డిసెంబర్ 27) కౌతాళం మండలం బంటకుంట గ్రామం లో వెలసిన శ్రీ మారికంబ దేవి దేవర మహోత్సవంలో పాల్గొన్ని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డి గారు వారికి గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు జిల్లా కార్యదర్శి అడివప్ప గౌడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చేన్నబసప్ప దేని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటపతి రాజు, నీలకంఠ రెడ్డి,రమేష్ గౌడ్, వెంకటరెడ్డి, డాక్టర్ రాజానంద్,మైనార్టీ నియోజకవర్గం అధ్యక్షులు టిప్పు సుల్తాన్, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు, మైనార్టీ జిల్లా కార్యదర్శి రెహ్మాన్, శివప్ప గౌడ్, కావాలి ఈరప్ప, నరసప్ప, రమేష్, తదితరులు పాల్గొన్నారు

## జనసేన సిద్దాంతాలు నచ్చి పార్టీలో చేరిక




పార్టీలోచేరుతున్న దృశ్యం

ఆళ్లగడ ప్రతినిధి డిసెంబర్ 27విభారె న్యూస్ :- జనసేన పార్టీ సిద్దాంతాలు నచ్చి చాగలమర్రి మండలం రాంపల్లెకు చెందిన 12 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారని ఆళ్లగడ్డ తాలూకా జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఇరిగెల సూర్యనారాయణ రెడ్డి లుఅన్నారు. ఆళ్లగడ్డ పట్టణం జనసేన పార్టీ కార్యాలయంలో మేకల రామకృష్ణ ఆధ్వర్యంలో రానీపల్లె కు చెందిన 12 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. వీరికి తాలూకా జనసేన పార్టీ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఇరిగెల సూర్యనారాయణ రెడ్డిలు కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఇరిగెల రాంపుల్లారెడ్డి మాత్లాదుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, తెలుగుదేశం లు కలిసి అధికారనీ లోకి రావడం ఖాయమన్నారు. మోహన్ రెడ్డి, పవన్ కుమార్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, మహమ్మద్, రఫీ, సాయి, అమర్నాథ్ రెడ్డి, బాబు, ఫక్రుద్దీన్, భార్గవ్ రెడ్డి, ముల్ల మాబు వలి తదితరులు జనసేన పార్టీ ఆకర్షలే జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పెసరాయి చాంద్ భాష, మిద్దె రాంపుల్లయ్య, పెద్ద బాలయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## గోనెగండ్ల జీనియస్ గ్లోబల్ స్కూల్ కి అక్రమ అనుమతులు ఇచ్చినటువంటి ఎంఈఓ వినోద్ కుమార్ ని సస్పెండ్ చేయాలి..

విభారె న్యూస్ డిసెంబర్ 27 గొనేగండ్ల.బుదవారం జీనియస్ గ్లోబల్ స్కూల్ కి గతంలో అక్రమ అనుమతులు ఇచ్చినటువంటి ఎంఈఓ వినోద్ కుమార్ ని సస్పెండ్ చేయాలని బుధవారం ఆర్ యు ఎస్ ఎఫ్, ఆర్ పి ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యకి, డీఈఓ రంగారెడ్డి కి వినత పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ యు ఎస్ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్,ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆఫ్రిది మాట్లాడుతూ గోనెగండ్ల మండలంలో జీనియస్ గ్లోబల్ స్కూల్ అనుకొని పెట్రోల్ బంక్ ఉంది. ఈ పాఠశాలలో దాదాపు 700 మంది పైగా విద్యార్థులు చదువుతున్నారు పెట్రోల్ బంక్ లో ప్రమాదవశాత్తు ఏదైనా జరగారాని ది జరిగితే పెద్ద ఎత్తున నష్టం జరిగే అవకాశం ఉంది అని తెలిసి కూడా అప్పటి ఎంఈఓ వినోద్ కుమార్ ఈ పాఠశాల అనుమతులు ఇవ్వడం జరిగింది దీన్ని బట్టి చూస్తే ఎంఈఓ వినోద్ కుమార్ స్కూల్ యాజమాన్యం దగ్గర ముడుపులు తీసుకున్నట్టు అర్థం అవుతుంది,అలాగే ఈ పాఠశాలకి నో ఆబ్జెక్టివ్ సర్టిఫికెట్ ఎన్ఓసి ఇచ్చిన పంచాయతీ సెక్రెటరీ మరియు విఆర్ఓ పై కూడా చర్యలు తీసుకోవాలని, కావున అవినీతికి పాల్పడిన ఎం ఈ ఓ వినోద్ కుమార్ కి పై చర్యలు తీసుకొని ఈయనను విధుల నుంచి తొలగించాలని కోరుతున్నాం లేనిపక్షంలో ఆర్ జె డి, ప్రిన్సిపల్ సెక్రెటరీ ఫిర్యాదు చేస్తామనివారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు,తిరుమల,వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన ముస్లిం మైనార్టీలు





విభారె న్యూస్ డిసెంబర్ 27 కర్నూలు (జిల్లా ప్రతినిధి). వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మాలిక్ భాషా నాయకత్వంలో 150 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబు రావు కాంగ్రెస్ పార్టీలో చేరిన మహబూబ్ భాష చాంద్ భాషా మహమ్మద్ మాభాష రియాజ్ హసన్ ఇంతియాజ్ బషీర్ జావీద్ బాబు అబ్దుల్లా మొదలగు 150 మంది కి కాంగ్రెస్ కండవాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. వారిని ఉద్దేశించి బాబురావు మాట్లాడుతూ అన్ని మతాలను కులాలను కలుపుకొని పోయే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒకటే అని ముస్లింలకు కాంగ్రెస్ పార్టీలో న్యాయం జరుగుతుందని భూస్వాముల సీలింగ్ భూములను నిరుపేదలకు పంచిన ఘనత అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కి దక్కుతుందని అలాగే నిరుపేదలకు మూడు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి కట్టించి ఇచ్చిన ఘనత శ్రీమతి ఇందిరా గాంధీ దని దేశంలో కాంగ్రెస్ గాలి వీస్తుందని పక్క రాష్ట్రాలైన కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పాటయ్యేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే ప్రతి కార్యకర్త లక్ష్మని బాబురావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మూలింటి మారెప్ప పిసిసి ఉపాధ్యక్షులు ఎం సుధాకర్ బాబు పిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈ లాజరస్ డిసిసి కార్యదర్శులు రియాజుద్దీన్, యజాస్అహ్మద్ సిటీ మైనార్టీసెల్ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉండవల్లి వెంకటన్న కే వెంకట రెడ్డి కే చంద్రశేఖర్ కొత్తపేట మున్న ప్రధాన కార్యదర్శి ఖాద్రి పాషా అభి నాయుడు మొదలగువారు ముస్లిం మైనార్టీ సభ్యులు పాల్గొన్నారు

# నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముందు నేషనల్ హైవే భాదిత రైతుల ధర్నా



---విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 27-కల్వకుర్తి - నంద్యాల 167 కె జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన భాదిత రైతులకు ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహారం బయటి మార్కెట్ ధరలో సగంకూడా రైతులకు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు , అధికారుల ఏకపక్ష ధోరణి వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని నంద్యాల మండలం పెద్ద కొట్టాల మాజీ సర్పంచ్ పి. జయ పాపిరెడ్డి, భాధిత రైతులు మహేష్ నాయుడు, బిళ్ళలాపురం రైతు లు శ్రీరాములు, గడ్డం మోహన్ కృష్ణ, కోటేశ్వరరావు, కొత్తపల్లి రైతులు భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముందు వందలాదిమంది భాదిత రైతులు ధర్నా చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి - నంద్యాల 167కె జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం భూసేకరణ రైతులకు శాపంగా మారిందని, రైతుల ప్రమేయం లేకుండా జాతీయ రహదారి నిర్మాణం కోసం భూములు తీసుకుంటున్నారని వారు ఆరోపించారు. కనీసం గ్రామ సభలు పెట్టి భాదిత రైతులతో మాట్లాడే తీరిక, ఓపిక రెవిన్యూ, జాతీయ రహదారి అధికారులకు లేదని, వారే మా పొలం ధర నిర్ణయించి బ్యాంకులో డబ్బులు జమచేస్తాం తీసుకొండని భాదిత రైతులకు నోటీసులు ఇవ్వడం దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా కేంద్రం నంద్యాల పట్టణానికి కేవలం రెండు, మూడు కిలోమీటర్ల దూరంలోనే మా విలువైన భూములు 167 కె జాతీయ రహదారి నిర్మాణంలో పోతున్నాయని, ఎకరం పొలం బయటి మార్కెట్ లో రెండు నుంచి ఐదు కోట్ల రూపాయల విలువ ఉందని, ప్రభుత్వం మాత్రం మార్కెట్ విలువ ఆధారంగా ఎకరాకు మూడు, ఆరు లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇస్తున్నామని నోటీసులు ఇవ్వడం ఎంత వరకు న్యాయం అని రైతులు నిలదీసారు.రైతులకు ప్రభుత్వం ఇంత అన్యాయం చేస్తున్నా ఎం. పి. ఎమ్మెల్యేలు మౌనంగా ఉండడం భాదిస్తుందన్నారు. మాకు సరైన నష్ట పరిహారం చెల్లించకుంటే న్యాయస్థానం ఆశ్రయిస్తామని భాదిత రైతులు హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.కలెక్టరేట్ వద్ద పెద్ద కొట్టాల, అయ్యలూరు, బిళ్ళళాపురం, కొత్తపల్లి తదితర గ్రామాల భాదిత రైతులు వచ్చి ప్రభుత్వం నిర్ణయంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు, రూరల్ సి ఐ దస్తగిరి బాబు, మూడవ పట్టణ సి ఐ నరసిహులు ట్రాపిక్ పోలీసులు అధిక సంఖ్యలో చేరుకొని రైతు ప్రతినిధులతో మాట్లాడి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడంతో రైతులు ధర్నా విరమించారు

## సొంత ప్రయోజనం కోసం ఎవరినైనా బలిచేయడం జగన్ నైజం

### మాజీ మంత్రి, నంద్యాల టిడిపి ఇంచార్జ్ ఫరూక్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 27-తన సొంత ప్రయోజనం కోసం ఎవరినైనా బలిచేయడం జగన్ నైజమని మాజీ మంత్రి, టిడిపి నంద్యాల అసెంబ్లీ ఇంచార్జ్ ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫరూక్ మాట్లాడుతూ సీఎం జగన్ చెప్పేదొకటి, చేసేదొకటని రాష్ట్ర ప్రజలకు అడుగడుగునా మోసాలు చేశాడని విమర్శించారు. ఓట్లేసి గెలిపించిన పులివెందుల ప్రజల ముందు పరదాలు కట్టుకుని తిరిగే పరిస్థితి వచ్చిందని, ఎత్తుకొని పెంచిన చిన్నాన్నను కిరాతకంగా హత్యచేసిన నేరస్థుల్ని కాపాడుతూ తల్లి, చెల్లిని సైతం తరిమేసి ద్రోహం చేశాడన్నారు.కడప స్టీల్ ప్లాంట్ ఊసే లేదని, అన్నమయ్యడ్యాం బాధితుల్ని నట్టేటముంచాడని, కృష్ణ, తుంగభద్ర జలాలపై హక్కుల్ని ధారాదత్తం చేసి రాయలసీమ ప్రాజెక్టులకు ద్రోహం చేశాడని ఆరోపించారు. యువతకు జాబ్ క్యాలెండర్ ఇస్తానని, ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేస్తానని మోసం చేశాడని, మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానని నమ్మబలికి మద్యం ఆదాయాన్ని బ్యాంకులకు తాకట్టు పెట్టి నాసిరకం మద్యం పోసి మహిళల మాంగల్యాలు తెంచుతూ ప్రతి వర్గాన్ని ప్రతి మనిషిని నమ్మించి మోసం చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు మనియర్ ఖలీల్, మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ముల్లా ఇలియస్ తదితరులు పాల్గొన్నారు.




## వంగవీటి రంగా గారి జ్ఞాపకాలు మరువలేనివి : డాక్టర్ సాయి కృష్ణ



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 27-నంద్యాల పట్టణం లో బుధవారం నంద్యాల నియోజకవర్గం బలిజ సంఘం సీనియర్ నాయకులు డాక్టర్ బి సాయి కృష్ణ ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా గారి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి కృష్ణ మాట్లాడుతూ. వంగవీటి రంగా పేదలకు ఎంతో మంది కి సహయ సహకారాలు అందించారని ఇప్పటికే ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్నారని పేదల గురించి ఎప్పుడూ ఆలోచించే వారని అటువంటి మహానుభావుడని కొనియాడారు .ఈ కార్యక్రమంలో బలిజ సంఘం కార్యకర్తలు లాయర్ జీవీ రమణ, ఆమిదాల సోమశేఖర్,రాము, సల్ల రమేష్ , బాలయ్య, శీను తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో నంది బాలోత్సవాలు ప్రారంభం

### హాజరు కానున్న ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రముఖులు



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి డిసెంబర్ 27-నంది బాలోత్సవ ప్రథమ పిల్లల పండుగ నేటి నుండి రెండు రోజులపాటు అట్టహసంగా ప్రారంభం కానున్నాయి. నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో రెండు రోజుల పాటు జరిగే నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బుధవారం నంద్యాల పట్టణం మున్సిపల్ టౌన్ హాల్లో నంది బాలోత్సవం లోగోను నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమరావతి బాలోత్సవం విజయవాడ కన్వీనర్ రామరాజు, నంది బాలోత్సవం గౌరవ సలహాదారు శంకరయ్య, ప్రధాన కార్యదర్శి నగేష్ లు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో మొదటిసారిగా ప్రభుత్వ, ప్రైవేటు మిషనరీ కార్పొరేట్ స్కూలు విద్యార్థిని విద్యార్థులందరూ కొత్తగా జరుపుకునే పిల్లల పండగ నంది బాలోత్సవం డిసెంబర్ 28, 29 తేదీలలో మున్సిపల్ టౌన్ హాల్ నందు జరుగుతుందన్నారు. ఈ పిల్లల పండుగలో జూనియర్స్ సబ్ జూనియర్స్ సీనియర్స్ విభాగాలుగా 15, అకాడమి 7 సాంస్కృతిక అంశాలలో 38 పోటీలు జరుగనున్నాయన్నారు. ఈ పోటీలలో సుమారు 50 విద్యాసంస్థల నుండి 2500 మంది విద్యార్థులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు. టౌన్ హాల్ లోని 3 సంస్కృతిక వేదికలు, 3 అకాడమిక్ వేదికలు మొత్తం ఒకేసారి 6 వేదికలపై పోటీలు జరుగుతాయన్నారు. రెండు రోజులపాటు పిల్లల పండగలో పాల్గొంటున్న విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నిర్వహణ కమిటీ భోజన ఏర్పాట్లు చేస్తున్నదని, పాల్గొన్న ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ తో పాటు ప్రతి స్కూల్ కి ఒక జ్ఞాపిక అందిస్తున్నట్లు తెలిపారు.మొదటి రోజు ముఖ్య అతిథులుగా అతిథులుగా నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, చైర్మన్ షేక్ మాబున్నిసా, నంది గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ అధినేత్రి సుజల, డిఆర్ఓ పుల్లయ్య శిల్పా సహకర్ చైర్మన్ శిల్పా నాగినిరెడ్డి,రాఘవేంద్ర బ్యాంకు కోచింగ్ సెంటర్ అధినేత దస్తగిరి రెడ్డి పాల్గొంటారని, రెండవ రోజు డిసెంబర్ 29న మాజీ మంత్రి ఎన్ఎండి ఫారుక్, ఆర్జిఎం విద్యాసంస్థల అధినేత మిద్దె శివరామ్, డిఇఓ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190